Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 14 శుక్రవారం,మార్చి 2025 సంపుటి :2 సంచిక: 170 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-







- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

2 లో

## నిజంగా అంత బాధపడ్డారా..

### కేంద్ర మంత్రి నిర్మలకు నటుడు విజయ్ సూటి ప్రశ్న

తమిళనాడుకు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త పెరియార్‌పై కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలను 'తమిళగ వెట్రి కళగం ' పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్ తీవ్రంగా ఖండించారు. ఏళ్లు గడిచినా పెరియార్ పేరు వాడకుండా ఉండలేని విధంగా ఆయన ప్రజల మనసుల్లో నిలిచిపోయారని మంత్రికి కౌంటర్ ఇచ్చారు.తమిళ భాషను అవమానించిన వ్యక్తికి పూలమాలలు వేస్తున్నారంటూ ఈవీకే పెరియార్ పేరును ప్రస్తావించకుండా పరోక్షంగా రాజ్యసభలో నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను విజయ్ తప్పుపట్టారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను పారదోలడానికి పెరియార్ చేసిన కృషిని కొనియాడారు. పెరియార్ బాల్య వివాహాలను వ్యతిరేకించారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని, కులం పేరిట జరిగిన అకృత్యాలను ఖండించారని విజయ్ గుర్తుచేశారు.సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్లు ఉండాలని మనం ఇప్పుడు మాట్లాడుతున్న విషయంపై ఆయన వంద సంవత్సరాల క్రితమే పిలుపునిచ్చి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని విజయ్ అన్నారు. పెరియార్ తమిళ భాషను అవమానించినందుకు కేంద్రమంత్రి నిజంగానే బాధపడ్డారా..? అని ప్రశ్నించారు.





2లో.

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

### మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ

హైదరాబాద్,మార్చి 13తెలంగాణ వీణ: జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు.

## కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు..

# చర్చకు రావాలి



కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు

బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే

కాంగ్రెస్ పాలనలో చేసినన్నీ పాలసీలు ఎవరూ చేయలే : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు

మిగతా 2 లో




## సంక్షేమానికి పెద్దపీట



### అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

### బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

2లో.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## జనాభా పెరుగుదల... దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి.హోళీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యాలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరి సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు.ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభిశృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన వియరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకేతను డిఎంకె వీడాలి.

మొదటిపేజీ తరువాయి

## అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం

హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ:

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

### కేటీఆర్ హుందగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్

కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

### సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్‌రావు మాటలు : బీర్ల ఐలయ్య

హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. 'మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

### సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి

ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు. 15 నెలల స్కాంగ్రేస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చూపెట్టారు కేసీఆర్ అని అన్నారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. వందల మంది ఎల్ఓపీ లీడర్లు అయ్యారు కానీ ఎవరు కూడా చావును కోరుకోలేదన్నారు. మొరిగే కుక్కలు మొరుగుతూనే ఉంటాయని.. కొండను చూసి కుక్కలు మొరిగితే కొండకు చేటా అని అన్నారు. 'కేసీఆర్ చావాలని నువ్వు కోరుకుంటున్నావు. కానీ కేసీఆర్ చచ్చే వ్యక్తి కాదు తెలంగాణను చావు నోట్లో తలపెట్టి తెచ్చిన వ్యక్తి కేసీఆర్. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా.. ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తర్వాత అయ్యేవాడా. నీకు రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ అనే విషయం గుర్తు పెట్టుకో' అని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు పెడుతున్న శాపనార్థాలకు కుక్క చావు చచ్చేది రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతులు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్ల రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. 'నువ్వు సక్కగా పాలన చేస్తే జర్నలిస్టులు రైతులు నిన్ను తిట్టేవారు కాదు కదా. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి' అంటూ పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### రేవంత్ అలా మాట్లాడటం సబబు కాదు : గంగుల కమలాకర్

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పట్ల సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు కరెక్టు అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. '2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. నిన్ను ఒక సీఎంగా చూస్తున్నాం. తెలంగాణ సీఎం అని రేవంత్ రెడ్డి అనుకుంటే పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. ఒక తండ్రిలాగా ఉన్న కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు. తెలంగాణ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి' అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

## ఈ సస్పెనషన్ ఓ లెక్క కానేకాదు: జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ:

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదని అన్నారు. శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన. స్పీకర్ పెద్దమనిషిగా.. రెఫరీగా ఉంటారు కాబట్టి.. ఆయనను పదేపదే రిక్వెస్ట్ చేశాను. కాంగ్రెస్ సభ్యులు ఇద్దరు 1.20గంటలు మాట్లాడారు. అప్పుడు మా సభ్యులు అభ్యంతరం తెలుపలేదు.. వారు సాఫీగా మాట్లాడుకున్నరు' అని తెలిపారు.స్పీకర్ నాకు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ తరఫున మాట్లాడేందుకు కేసీఆర్ నాకు అవకాశం ఇచ్చారు. నేను దానికి సంబంధించి రాత్రి జిల్లాలోని రైతులు, అన్నివర్గాల ప్రజలతోని మాట్లాడాను. వాళ్ల సమస్యలను ఎలా ప్రతిబింబించాలి.. రాష్ట్రంలో ఎండిపోతున్న పొలాలు, అక్కడ రైతులు చెబుతున్న బాధలు.. వివిధ వర్గాల ప్రజలు ఎలా మోసపోయోమని చెబుతున్నరో.. వాటన్నింటిని శాసనసభలో మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. అందులో ఎక్కడా ఒక్క తప్పుమాట, పొరపాటు మాట.. స్పీకర్‌ను కించపరిచే మాట లేదు. ప్రభుత్వాన్ని నిలదీసే మాట ఉంది. ప్రభుత్వం బట్టలు విప్పే మాట ఉంది.. ఉండి తీరుతుందని అన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షంగా మా బాధ్యత అన్నారు. శాసనసభలో ఆపినంత మాత్రానా.. ప్రజాక్షేత్రంలో మమ్మల్ని ఆపలేరు' అని జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## సంక్షేమానికి పెద్దపీట

హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ:

తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ ఆర్థికంగా ఎదిగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అనుభవం కలిగినది, పాత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాం' అని ఆయన వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ, 'కేంద్రం పెద్దన్న లాగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. బీజేపీ నేతలు తులం బంగారం గురించి మాట్లాడుతున్నారు. 15 లక్షల రూపాయలు అందిస్తామని చెప్పారు, ఏమైపోయాయి? రైతులకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ వారి కోసం ఉరి చట్టాలు తీసుకొచ్చారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు' అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే నిధులను కేంద్రం తిరిగి ఇవ్వడం లేదు. పైగా, బాత్రూంలపై, రేషన్ షాపులపై బీజేపీ నేతల ఫోటోలు పెట్టాలని చెబుతున్నారు' అని మంత్రి మండిపడ్డారు. 'రైతు రుణమాఫీపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కానీ, తెలంగాణ ప్రభుత్వం నిర్మల్ నియోజకవర్గంలో 23,906 మంది రైతులకు రూ.202.55 కోట్ల రుణ మాఫీ చేసింది. రెండు లక్షల లోపు రుణమాఫీ అమలు చేయడం ద్వారా రైతులకు మద్దతుగా నిలుస్తున్నాం. నిర్మల్‌కు వచ్చి దీనిపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమాన్ని ఒక్క అడుగు కూడా తగ్గించదని, అభివృద్ధే తమ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీజేపీ అనవసర విమర్శలు చేయడం మానేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

## కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి

హైదరాబాద్,మార్చి13ప్రజాసాక్షి

మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# మల్లంపేటలో రోడ్డు విస్తరణ కోసం నిరసన తెలిపిన స్థానికులు

**తెలంగాణ వీణ దుండిగల్**

దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో బాచుపల్లి నుండి మల్లంపేట వైపు వెళ్లే రోడ్డు రద్దీ కారణంగా చాలా మంది ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి రోడ్డు విస్తరించాలని కోరుతూ మల్లంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ప్రజలు నిరసన వ్యక్తం చేశారు.బీజేపీ నాయకులు ఎంబారి ఆంజనేయులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంగా ప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణ జరుపకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేడ్చల్ ఆతిష్ బాబు మాట్లాడుతూ ఈ రోడ్డు లో కంపెనీల ట్రక్కులు ఎక్కువగా ప్రయాణించడం వల్ల యాక్సిడెంట్లు జరిగి 16 మంది వరకు చనిపోయారని వాపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి బాచుపల్లి టు మల్లంపేట రోడ్డు విస్తరించాలని కోరుతూ కాలనీవాసులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల దాహార్తి కోసం చేగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు

**చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ల పెళ్లిరోజు సందర్భంగా బహుకారణ**

**తెలంగాణ వీణ, చేగుంట**

పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం చేగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయాన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా దాహార్తి అవసరంలో ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లు కలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు. దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు.దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాడని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో చేగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్యశ్రీ. సర్వేర్ రవీందర్.శ్రావణ్.రాజేష్. ప్రవీణ్.గాంధీరాజ్.రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# క్రైస్తవ కళాకారుల రాష్ట్ర కమిటీ ఎన్నిక

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ కళాకారుల సమావేశం గురువారం లాలపేటలోని లోగోస్ గాస్పల్ చర్చిలో జరిగింది. ఈ సందర్భంగా క్రైస్తవ కళాకారుల రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులుగా గొంగల్లా సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా జంగిటి బాబు, ప్రధాన కార్యదర్శిగా టి. వెంకన్న, సహాయ కార్యదర్శిగా మారపాక సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ కృష్ణ, కోశాధికారిగా ఖాతా లూకాస్, కార్యవర్గ సభ్యులుగా బద్రు పాల్ నాయక్, జీ రమేష్, బైరపాక ఏలియా, రామచంద్రయ్య తాళ్ల యాకో బ్, పోడెపాక రవీందర్, జన్ను అరుణ్ కుమార్ పురుషోత్తం స్వామి, సలహాదారులు బక్క ఏలియా, గడిపే సుదర్శన్ , లీగల్ అడ్వైజర్ గ్యాదరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం ల్ ఉన్నటువంటి మేడల్ ప్రభుత్వ పాఠశాల లో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భద్ర కాళీ రోడ్డు లైన్స్ ఒనర్ కొండాపూర్ దుర్గ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందించడం జరిగింది. ఈ సందర్బంగా వడ్ల నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి పరీక్షలు బాగా రాసి పాఠశాల ను జిల్లాలో, మండలో మంచి పేరు తేవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ చంద్రకళ,సీనియర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అర్బల్ లైఫ్ న్యూట్రీషన్ సెంటర్ ప్రారంభించిన అయిత పరంజ్యోతి

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట.. నిజాంపేట్ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన అర్బల్ లైఫ్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పాల్గొన్నారు. అనంతరం అయిత పరంజ్యోతిని శాలువాతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమం లో సోమ సత్యనారాయణ, కొలుపుల స్వామి అయిత పురంజ్యోతిని సొసైటీ డైరెక్టర్ రఘురాములు తదితరులు పాల్గొన్నారు



# మహిళల భద్రతకు పెద్దపీట

## ఉమెన్ ప్రొటెక్షన్ వింగ్ ఏర్పాటు చేశాం: డిజిపి

**అమరావతి,మార్చి13తెలంగాణ వీణ:**

ఆంధ్రప్రదేశ్‌లో ఉమెన్ సేఫ్టీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టామని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇప్పటి వరకు ఉండేది.. ఇప్పుడు ఐజీ నేతృత్వంలో ఉమెన్ ప్రొటెక్షన్ వింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. అలాగే.. రాష్ట్ర వ్యాప్తంగా 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కాల్స్ వచ్చినపుడు రెస్పాన్స్ టైం వీలైనంత వేగంగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు. మరోవైపు.. శక్తి యాప్ కూడా అందుబాటులో ఉందని డీజీపీ హరీష్ కుమార్ చెప్పారు. మిస్సింగ్ చైల్డ్ గురించి కూడా ఈ యాప్ ద్వారా పోలీసులకు తెలియజేయవచ్చని అన్నారు. సైబర్ క్రైమ్ నేరాలు పెరుగుతున్నాయి.. సైబర్ క్రైమ్స్ పరివేక్షణకు అధికారులతో ఒక వింగ్ ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్‌లను కూడా కాంట్రాక్ట్ పద్ధతిలో ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా చెప్పారు. మరోవైపు.. 11 వేల ఎకరాల్లో గంజాయి సాగు నిర్వీర్యం చేశాం.. డ్రోన్ సాయంతో ఈ వివరాలు సేకరించామన్నారు. డ్రగ్స్ అమ్మే వారి ఆస్తులను సీజ్ చేస్తున్నామని డీజీపీ తెలిపారు. ఏపీలో శాంతి భద్రతల సమస్యకు కారణమైన వారు ఎక్కడ ఉన్నా పట్టుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండండి..




# చేగుంట మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్.

**తెలంగాణ వీణ, చేగుంట**

చేగుంట మండలం ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలకు పరిసర ప్రాంత ప్రజలకు హెూలీ పండుగ పురస్కరించి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు.సహజ రంగులతో పండుగ జరుపుకోవాలని చేగుంట ఎంపీపీ మాసల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.చేగుంట మండల వ్యాప్తంగా వ్యాప్తంగా నిండు చెరువులు మత్తడి దునుకుతూ,పాడి పంటలతో ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య పండగను జరుపుకోవాలని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ తెలిపారు.పచ్చని చిగురులతో కొత్తదనం సంతరించుకుని,వినూత్నంగా పున:ప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హెూలీ పండుగ స్వాగతం పలుకుతుందని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు.చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెూలీరూపంలో స్వాగతం పలికే భారతీయ సాంప్రదాయం రమణీయమైనదన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలకు భహిరంగ క్షమాపణ చెప్పాలి

**తెలంగాణా వీణా. హైదరాబాద్**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి లకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్ తెలిపారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వారాసిగూడ పద్మశాలి సంఘం లో చేనేత మగ్గం ను పసుపు నీళ్లతో శుద్ధి చేసి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిక్కా దేవిదాస్ హాజరై మాట్లాడుతూ పద్మశాలి లు చేనేత కార్మికులు మార్కండేయ స్వామి తో సమానంగా భావించే పవిత్ర చేనేత మగ్గాన్ని అపవిత్రం చేశాడని, చేనేత మగ్గం పై కాళ్ల కు నల్ల బూట్లు వేసుకొని చేనేత మగ్గం పై కూర్చొని నడిపిన విధానాన్ని పద్మశాలి ల, చేనేత మనోభావాలు దెబ్బ తిన్నాయని, సీ ఎం భహిరంగ కమాపణ చెప్పాలని, ఇటీవల ప్రకటించిన 33కోట్ల రుణమాఫీ బ్యాంకు వాళ్ళతో మాట్లాడి తక్షణమే అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున పద్మశాలి లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం లో బల్ల గీత, కూరపాటి సుమలత, చింత కింది సుజాత తదితరులు పాల్గొన్నారు.



# హోలీతో పాటు.. రంజాన్ శుక్రవారం

## ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ:**

35 ఏళ్ల తర్వాత హోలీ పండుగ, రంజాన్ మాసములోని రెండవ శుక్రవారం ఒకే రోజు వచ్చాయని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. రెండు పండుగలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ సిటీ పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి జోన్ లోని సున్నితమైన, ముఖ్యమైన ప్రాంతాలలో పికెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.

# హెూలీ వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్

**తెలంగాణ వీణ, చేగుంట**

హెూలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్ ప్రకటన విడుదల చేశారు. హెూలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.




# మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయి

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి ..శివసేన రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్

**తెలంగాణ వీణ/ఓయూ:**

మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పిలుపునిచ్చారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ ప్రీమియర్ లీగ్ కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఐదు రోజుల పాటు జరగనున్న పోటీలకు, మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ క్రీడలు నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని వారు అభినందించారు. క్రీడలు శరీర ఎదుగుదలకు,మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడుతుందని వారు అన్నారు. భగత్ సింగ్ కు మన దేశం ఏమి చేసిందని ఆలోచించకుండా.... దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్థ సేవలను గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చుకోవచ్చని వారు ఉద్ఘాటించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధి పర్చడానికి కృషి చేస్తుందని వారు అన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆ వ్యాసనాల వల్ల మానసిక ఒత్తిడి తెచ్చి కుటుంబాలకు, సమాజానికి దూరం అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్, సీపీఐ హైదరాబాద్ జిల్లా నేత చెట్టుకింద శ్రీనివాస్ తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.






# బబ్బల రథం ఆలయం లో అన్నదాన కార్యమాలు

**తెలంగాణా వీణా హైదరాబాద్**

ప్రతీ ఏడు పాల్గుణ శుద్ధ దషిమి నుండీ 5రోజుల పాటు నిజామాబాద్ లోని కస్బా గల్లీ లో బబ్బల్ రథం ఆలయం లో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవా ల్లో భాగంగా ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు అనిల్ కుమార్ మల్లోల్కర్ మాట్లాడుతూ తన తండి నరహర్ రావు కుటుంబ సభ్యులు ఈ ఆలయం రోజు రోజుకు అభివృద్ధి చేస్తూ ప్రతీ సంవత్సరం ఉత్సవాలు అభిషేకం. భజన కార్యక్రమాలు జరుపుకుంటారని, చుట్టు ప్రక్కల కాలనీ లనుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యములు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమం లో రాఘవేంద్ర మల్లోల్కర్, వినోద్ మల్లోల్కర్, అనిల్ మల్లోల్కర్, పలాజీ మల్లోల్కర్, ప్రవీణ్ మల్లోల్కర్, అభిజిత్ మల్లోల్కర్, తదితరులు పాల్గొన్నారు..



# ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ ను కలిసిన ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోసియేషన్..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం. కుమార్ తో ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓయూ సెనేట్ హాల్లో నాన్ టీచింగ్ కాంట్రాక్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల మీద వైస్ ఛాన్సలర్ తో చర్చించడం జరిగింది. అన్ని సమస్యలకు వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందిస్తూ, అన్ని సమస్యలను తీర్చడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా వెంకటేష్, మరియు తెలంగాణా రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ అసోసియేషన్ చైర్మెన్ సూర్యచందర్, కన్వీనర్ చేర్యాల శ్రీనివాస్, కో కన్వీనర్ కట్కూరి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ యస్.అరుణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్, యారాల రాజేష్,వైస్ చైర్మన్ మన్మోహన్, రాగిణి, ఆబేద్, చంద్రశేఖర్, అరవింద్, రాజ్యాలక్ష్మి, సుజాత, శివ, జంగయ్య నరేందర్, అజయ్, మల్లికార్జున్, సహజ, చేతన్, శేఖర్, సతీష్, ప్రవీణ్, ఎం శ్రీనివాసరెడ్డి, రాము, రంగన్న, శిరీష, నవీన, బాలరాజు మజర్ పసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

బిజెపి జిల్లా కవ యిత్రి మొల్లకార్యదర్శి మలికంటి వీరన్న మొల్ల జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ దగ్గర ట్యాంక్ బండ్ దగ్గర కవ యిత్రి మొల్ల విగ్రహానికి బిజెపి స్టేట్ ఆఫీసులో మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో బిజెపి ఆఫీస్ లో తెలంగాణ ఓబిసి ప్రెసిడెంట్ ఆనంద్ గౌడు బిజెపి సీనియర్ నాయకులు ఆచారి శ్రీశైలం కుమ్మరి సంఘం ట్రస్ట్ సంఘం చైర్మన్ బిక్షపతి మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్ కార్పొరేటర్ మహేందర్ ప్రెసిడెంట్ శివానంద్ కుమ్మర సంఘం నాయకులు సిల్వేర్ శంకర్ మల్లికంటి వీరన్న ఓయూ కుమ్మరి సంఘం నాయకులు ఖమ్మంపాటి సత్యనారాయణ కుమ్మరి సంఘం నాయకులు భారీ ఎత్తున వచ్చి నివాళులు అర్పించారు తరలివచ్చి నివాళులు అర్పించారు




# తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శం - విక్రమ్ గౌడ్

**తెలంగాణవీణ, హైదరాబద్**

సంస్కృతంలో ఉన్న రామాయణన్ని పండితుల నుంచి సామాన్య ప్రజల వరకు అర్ధమయ్యే రీతిలో అచ్చమైన తెలుగులో రచించిన మహాఖ్యాతి మొల్ల మాంబకే దక్కుతుందని బీసీ వ్యిద్యార్థి సంఘము జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ అన్నారు. మొల్ల జయంతి సందర్భంగా ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.కడప జిల్లాలోని నిరుపేద కుమ్మరి కుటుంబంలో 14వ శతాబ్దంలో జన్మించినదని అన్నారు. చిన్నతనం నుంచే రాముడుపై దైవభక్తి ఉండడం వల్ల రామాయణ%శీ% రాయాలనే ఆలోచన భీజం బాల్యం నుంచే పడిందని అన్నారు.ఒక శూద్ర స్త్రీ రామాయణన్ని రాయడం కొన్ని వర్గాలు రచనలను జీర్నచుకోలేఖ పోయారని ప్రతీ ఒక్కరికీ రామాయణం చేరడం మొల్ల మభ గారి కృషితో నే సాధ్యం అన్ని విద్య ఎవరి సొత్తు కాదని ఆ రోజ్జులోనే నిరూపించిన తొలి మహిళా రచయిత్రి మొల్లమభ గారు అన్ని విక్రమ్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కుంభంపాటి సత్యనారాయణ ప్రజా ప్రతి . పొదిల్లా సతీష్ , రాంబాబు ప్రజాపతి, రాము ప్రజాపతి, మనోజ్ కుమార్ బీసీ నాయకులు పాల్గొన్నారు.




# హెూలీ వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

## ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి

**ఉప్పల్, తెలంగాణ వీణ .....**

హెూలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని ఉప్పల్ సీఐ ఎన్ ఎలక్షన్ రెడ్డి సూచించారు. హెూలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీ స ు క ో వ డ ం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.



# ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

## మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు

## రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం

**న్యూఢిల్లీ,మార్చి13తెలంగాణ వీణ:**

ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం.

# ఉస్మానియా యూనివర్సిటీలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి శవయాత్ర.

## స్పీకర్ ప్రసాద్ కుమార్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి

## : ఓయూ విద్యార్థి నాయకులు వలిగొండ నరసింహ

**తెలంగాణ వీణ/ఓయూ:**

స్పీకర్ ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు పై భగ్గుమన్న ఓయూ విద్యార్థులు, ఓయు లో విద్యార్థి విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో జగదీశ్ రెడ్డి శవయాత్ర చేయడం జరిగింది, ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ దళిత స్పీకర్ ఉండడం సహించలేక అహంకారంతో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ అవమానించిన జగదీశ్ రెడ్డి దళిత సమాజానికి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ఎక్కడికక్కడ అడ్డుకొని ప్రత్యక్ష దాడుల కూడా వెనుకాడమని హెచ్చరించడం జరిగింది. దళితుల ముఖ్యమంత్రి చేస్తాను మోసం చేసి పదేండ్ల టిఆర్ఎస్ పరిపాలనలో దళితులని నిలువునా మోసం చేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దళిత సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని ,దళితులు ఉన్నత పదవులలో ఉండడాన్ని చూసి ఓర్వలేక, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు . దీనికి నైతిక బాధ్యత వహిస్తూబిఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బోరెల్లి సురేష్, శివ , దోటి శ్రీనివాస్,ఆరేకంటి శ్రీకాంత్, నెమ్మది మహేష్ ,కల్వకుర్తి శ్రీశైలం, శ్రీనాథ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.








# సామజిక న్యాయానికి కేరప్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

## పి సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

గాంధీభవన్ లో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్ లతో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీలకు హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేసిందన్నారు.2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశంగా అసెంబ్లీలో బిఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సంపత్ కుమార్ల సభ్యత్వం రద్దు చేశారు.గత అసెంబ్లీలో కాంగ్రెస్ ఇప్పటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి సీఎల్పీ నేతగా అవకాశం ఇస్తే ప్రతిపక్ష హోదా లేకుండా చేశారన్నారు.బిఆర్ఎస్ హయంలో డిప్యూటీ సీఎంగా ఉన్న రాజయ్యను కేసిఆర్ ప్రభుత్వం తొలగించింది.అసెంబ్లీలో దళిత స్పీకర్ పట్ల జగదీశ్వర్ రెడ్డి వ్యవహరించిన తీరు సరికాదు..దళితుల పట్ల బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నా తీరును ప్రజలు గమనించాలన్నారు.సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుంటే ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు బలహీన వర్గాలను కించ పరుస్తోందన్నారు.ప్రజాస్వామ్యం, రాజకీయ విలువల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదంఏడాది కాంగ్రెస్ పాలనపై పై చర్చకు మేము సిద్దం..బిఆర్ఎస్ నేతలు సిద్ధమా?అని ప్రశ్నించారు దేశ చరిత్రలో తక్కువ సమయంలో రికార్డ్ స్థాయిలో దోచుకుంది కేసిఆర్ కుటుంబం అన్నారు అసెంబ్లీలో ఉన్నత స్థానంలో దళితుడికి కాంగ్రెస్ పెద్దపీట వేస్తూ స్పీకర్ పదవిస్తే, ఆ స్పీకర్‌ను కించపరిచేలా బిఆర్ఎస్ నేతలు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.దళితులను చిన్నచూపు చూడడం కేసిఆర్ మాదిరి బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారింది.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ ఆనాడు మోసం చేశాడు.. ఆయన బాటలోనే బిఆర్ఎస్ నేతలు నడుస్తున్నారన్నారు.రాహుల్ గాంధీ ఆశయం మేరకు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సమన్యాయం జరగాలని.. రాష్ట్రంలో కులగణనను విజయ వంతంగా పూర్తి చేసి దేశానికే స్పూర్తిగా నిలిచాం,ఎవరు ఎంతో వారికి అంత వాట అన్న నినాదం రాహుల్ గాంధీ ఇచ్చారు, కులగణన లెక్కలను అనుసరించి బీసీలకు రాజకీయ, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ నిర్ణయించినా ప్రతిపక్షాల నుండి ఎలాంటి స్పందన లేదన్నారు.కుల సర్వే గురించి కేటీఆర్, హరీశ్ రావుకు మాట్లాడే అర్హత లేదన్నారు.బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై చట్టసభల్లో తీర్మానం చేయబోతున్నాం. కేంద్రానికి పంపుతాం. కేంద్రంలో బిల్లు ఆమోదించేలా రాష్ట్ర బీజేపీ, బీఆర్ఎస్ ఒత్తిడి తేవాలని,తెలంగాణ ఉద్యమంలో విజయశాంతి పాత్ర కీలకం,2023 ఎన్నికలో స్టార్ క్యాంపెయిన్ గా విజయశాంతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. విజయశాంతి గురించి మాట్లాడటానికి బిఆర్ఎస్ నేతలకు అర్హత లేదన్నారు.






# చిల్కానగర్ డివిజన్లోని అన్ని గ్రవేయర్డ్ లో పార్కులకు నిధులు కేటాయిస్తాం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## .... చిల్కానగర్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ,ఉప్పల్....**

చిల్కానగర్ డివిజన్ లో నీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్, మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు, గార్డెన్ గ్రాసింగ్, ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్ యార్డ్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్, గ్రేవ్ యార్డ్ ఫ్లోరింగ్ మరియు స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు, గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని కొనియాడారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అన్ని గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, డివిజన్లోని అన్ని పార్కులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో పార్కుల అభివృద్ధి మరియు ఓపెన్ జిమ్ ల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాలాజీ ఎంక్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు డివిజన్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మరోమారు ప్రయోగం విఫలం

## సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష

**వాషింగ్టన్,మార్చి13తెలంగాణ వీణ:**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడింది. అమెరికాలోని ఎ÷-లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడించింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడింది. క్రూ-10 ద్వారా కొత్త బృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

# భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

## హోళీపండగకు ప్రత్యేక స్థానం

**హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ:**

హోళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోళీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోళీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోళీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోళికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోళీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోళీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోళీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోళీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోళీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోళీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోళీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోళీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

# వసంతాగమన సూచిక

## కృష్ణుడికి డోలోత్సవ వేడుక !

**తిరుమల,మార్చి13తెలంగాణ వీణ:**

ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాఢ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహు.. కుహు.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ..

# దేశవ్యాప్తంగా హోళీ వేడుకలు

## వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు

**న్యూఢిల్లీ,మార్చి13తెలంగాణ వీణ:**

హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.హోలీ రోజున రంగులు పూసుకోవడంతో బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. హిందూ పురాణాల ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఈ ఉత్సావాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు, పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వలన స్నేహబంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలా మంది నమ్మకం.అయితే ఈ రంగుల పండుగలో వినోదాలతో పాటు ఆనందమయ హోలీ జరుపుకోవాలంటే కొన్ని విషయాల్లో జాగ్రత్తలతో పాటు అప్రమత్తత అవసరమని వైద్యులు చెబుతున్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా

# కాప్రా సర్కిల్ ...

**ఆగని అదనపు అంతస్తుల నిర్మాణాలు... పట్టించుకోని అధికారులు...**



తెలంగాణవీణ,

కాప్రా

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో నిబంధనలను ఉల్లంఘించి అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాఅధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి , మీర్పేట్ హెచ్బీకాలనీ, నాచారం, మల్లాపూర్ డివిజన్ ల పరిధిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణాలపై పర్యవేక్షణ లోపించడంతో పాటు సిబ్బందే ఇక్కడి నిర్మాణాలకు అండగా నిలుస్తారనే విమర్శలున్నాయి. ఫిర్యాదు చేసినా పట్టించుకున్న ధఖాలాలు కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. పద్మశాలి టౌన్ షిప్ లో అధికారులు అదనపు అంతస్తుల నిర్మాణ పనులను అడ్డుకుని సెంట్రింగ్ బాక్సులను తొలగించినా యథేచ్చగా నిర్మాణపనులు పూర్తి చేసుకోవటం అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణపనులను అడ్డుకున్నా తిరిగి యథేచ్చగా వెలుస్తున్నాయంటే సిబ్బంది హస్తం లేకుండా జరుగుతున్నాయా ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమ షెడ్లనిర్మాణాలకు, ఆదనపు అంతస్తులకు అండగా నిలుస్తున్నారనీ, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.





# మరోమారు ప్రయోగం విఫలం

## సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష

**వాషింగ్టన్,మార్చి13తెలంగాణ వీణ:**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడింది. అమెరికాలోని ఎ÷-లోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడించింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడింది. క్రూ-10 ద్వారా కొత్త బృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

# భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

## హోళీపండగకు ప్రత్యేక స్థానం

**హైదరాబాద్,మార్చి13తెలంగాణ వీణ:**

హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

# వసంతాగమన సూచిక

## కృష్ణుడికి డోలోత్సవ వేడుక !

**తిరుమల,మార్చి13తెలంగాణ వీణ:**

ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనీని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహు.. కుహు.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ..

# దేశవ్యాప్తంగా హోళీ వేడుకలు

## వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు

**న్యూఢిల్లీ,మార్చి13తెలంగాణ వీణ:**

హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.హోలీ రోజున రంగులు పూసుకోవడంతో బంధుత్వాలను, స్నేహాలను మరింత దగ్గర చేస్తుంది. హిందూ పురాణాల ప్రకారం కృష్ణుడు గోపికలతో కలిసి బృందావనంలోని పువ్వులు, రంగులతో ఈ ఉత్సావాన్ని జరుపుకున్నట్లు పెద్దలు చెబుతారు. ఇలా రంగులు, పువ్వులు ఒకరిపై ఒకరు చల్లుకోవడం వలన స్నేహబంధాలు, ప్రేమ, సౌభాగ్యాలు పెరుగుతాయని చాలా మంది నమ్మకం.అయితే ఈ రంగుల పండుగలో వినోదాలతో పాటు ఆనందమయ హోలీ జరుపుకోవాలంటే కొన్ని విషయాల్లో జాగ్రత్తలతో పాటు అప్రమత్తత అవసరమని వైద్యులు చెబుతున్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

## పోలీసులకు లొంగిపోయిన 17మంది మావోలు

**బీజాపూర్,మార్చి13తెలంగాణ వీణ:**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 17మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 9మందిపై రూ.24లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సీఆర్‌పీఎఫ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు దినేష్ మొడియం (36), అతడి భార్య జ్యోతి తాటి అలియాస్ కళా మొడియం (32) ఉన్నట్లు తెలిపారు. దినేష్ తలపై రూ.8లక్షలు, జ్యోతిపై రూ.5లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. అలాగే, ఏరియా కమిటీ సభ్యులు దుడ్ల కరంపై రూ.5లక్షలు, మరో ఆరుగురి తలలపై రూ.లక్ష చొప్పున రివార్డు ఉందన్నారు. వీరందరూ గంగలూరు ఏరియా కమిటీలో వివిధ హోదాల్లో చురుగ్గా ఉన్నవారేనన్నారు. వీరి లొంగుబాటు వెనుక డిస్టిక్ట్ రిజర్వ్ గార్డు, బస్తర్గ ÷టైర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఎస్పీ వివరించారు. సైద్ధాంతిక లోపాలు, అమాయక గిరిజనుల పట్ల కొందరు సీనియర్లు దోపిడీకి పాల్పడటం వంటి చర్యలతో కలత చెందడం, భద్రతా బలగాల ప్రభావం పెరిగిన నేపథ్యంలో వీరంతా లొంగిపోయినట్లు బీజాపూర్ సీనియర్ ఎస్పీ తెలిపారు. అలాగే, గ్రామాల్లో అభివృద్ధి కోసం తాము చేపట్టిన నియా నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) అనే పథకం పట్ల ఆకర్షితులయ్యారన్నారు. లొంగిపోయిన వారికి రూ. 25వేలు చొప్పున సహాయం అందించామని.. ప్రధాన స్రవంతిలోకి చేర్చేందుకు ప్రభుత్వ విధానం ప్రకారం వారికి పునరావాసం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది బస్తర్‌లో 792మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో 65మంది లొంగిపోయారు.

GS9 TV తెలుగు

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024

## కెప్టెన్ గా రోహిత్ అరుదైన క్లబ్ లోకి ఎంట్రీ..

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిపించిన సారథి రోహిత్ శర్మ తాజాగా అరుదైన ఘనత సాధించాడు. భారత్ మూడో చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన హిట్ మ్యాన్.. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. దీంతో ఒక ఐసీసీ వన్డే టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును నెగ్గిన నాలుగో కెప్టెన్ గా నిలిచాడు. ఈ లిస్టులో ఇప్పటికీ కేవలం ముగ్గురు మాత్రమే ఉండగా, తాజాగా రోహిత్ చేరికతో ఈ సంఖ్య నాలుగుకు చేరింది. దాదాపు 29 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చిన ఈ మెగాటోర్నీలో భారత్ దూకుడైన ఆటతీరు ప్రదర్శించింది. ఆడిన ఐదు మ్యాచ్ ల్లోనూ విజయం సాధించి, అన్ బీటెన్ గా ఈ టైటిల్ ను కైవసం చేసుకుంది. గతేడాది రోహిత్ సారథ్యంలోనే టీ20 ప్రపంచకప్ ను కూడా భారత్ ఇలాగే అన్ బీటెన్ గా ఉంటూ సాధించడం విశేషం. అయితే తాజా టోర్నీలో రోహిత్ నమోదు చేసిన ఘనతను చూసి, భారత అభిమానులు ముచ్చట పడుతున్నారు. ఇక ఐసీసీ వన్డే టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచిన క్రికెటర్లను పరిశీలిస్తే.. క్లైవ్ లాయిడ్ (1975 వన్డే ప్రపంచప్, వెస్టిండీస్), రికీ పాంటింగ్ (2003, వన్డే ప్రపంచకప్, ఆస్ట్రేలియా), ఎంఎస్ ధోనీ (2011 వన్డే ప్రపంచకప్, భారత్) మాత్రమే గతంలో ఈ ఘనత సాధించారు. తాజాగా రోహిత్ కూడా వీరితో చేరాడు. అయితే పై ముగ్గురు వన్డే ప్రపంచకప్ లో ఈ ఘనత సాధిస్తే, రోహిత్ మాత్రం.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఈ ఫీట్ రిపీట్ చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్ల భిన్నంగా నిలిచినది ఏదైనా ఉందంటే, రోహిత్ ఆటతీరే అనడంలో ఎలాంటి సందేహం లేదు. సెకండ్ బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన పిచ్ పై తను 76 పరుగులతో రాణించి, జట్టును విజయం వైపు నడిపించాడు. ఇక ఫైనల్లో తను భిన్నంగా ఏమీ ఆడలేదని రోహిత్, మ్యాచ్ ముగిశాక చెప్పుకొచ్చాడు. దుబాయ్ లో పరిస్థితుల రిత్యా, గత నాలుగు మ్యాచ్ ల్లో ఎలాగైతే ఆడానో, ఈ మ్యాచ్ లోనూ అలాగే ఆడినట్లు పేర్కొన్నాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడి, వీలైనంతగా పరుగులు సాధిస్తే, ఛేజింగ్ సాఫీగా సాగుతుందని భావించినట్లు తెలిపాడు. పవర్ ప్లే ముగిశాక, ఫీల్డ్ స్ప్రెడ్ అయ్యాక, దానికి తగినట్లుగా గేమ్ ప్లాన్ రూపొందించుకున్నట్లు పేర్కొన్నాడు. ఇక రోహిత్ ఇన్నింగ్స్ తో భారత్ ముచ్చటగా మూడోసారి మెగాటోర్నీని కైవసం చేసుకుంది. 2002, 2013తోపాటు తాజాగా 2025లోనూ ఈ టోర్నీని తన ఖాతాలో వేసుకుంది. దీంతో భారత్ కు రెండో ఐసీసీ టైటిల్ అందించిన కెప్టెన్ గా రోహిత్ గుర్తింపు పొందాడు. అందరికంటే మిన్నగా ధోనీ మూడు ఐసీసీ టైటిల్స్ (2007 టీ20, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ)లను ధోనీ.. జట్టుకు అందించాడు. తను మాత్రమే అత్యంత విజయవంతమైన భారత కెప్టెన్ గా నిలిచాడు.



## బుమ్రాద కెరీర్‌పై షేన్ బాండ్ ఆందోళన



టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం వెన్నునొప్పి గాయం నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నాడు. మరో 10రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీల్?లో బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో అతడి కెరీర్?పై న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ షేన్ బాండ్ ఆందోళన వ్యక్తం చేశాడు. మరోసారి అదే స్థానంలో గాయం రిపీట్ అయితే అతడి కెరీర్ ప్రమాదంలో పడుతుందని అన్నాడు. బుమ్రా విషయంలో బీసీసీఐ ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని బాండ్ పేర్కొన్నాడు. 'ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో బుమ్రాను వరుసగా రెండు కంటే ఎక్కువ మ్యాచ్?ల్లో ఆడించకూడదనేనది నా అభిప్రాయం. అదే ప్లేస్?లో బుమ్రాకు మరోసారి గాయం జరిగితే, మళ్లీ సర్జరీ చేయడం కూడా కష్టంగా ఉంటుంది. దీంతో అతడి కెరీర్? రిస్క్?లో పడుతుంది. మరి మేనేజ్?మెంట్ బుమ్రా విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో చూడాలి. జట్టుకు బుమ్రా విలువైన ఆటగాడు. ఫిట్?గా ఉన్నాడన్న ధైర్యంతో ఐపీఎల్ నుంచి బుమ్రాను డైరెక్ట్?గా టెస్టు ఫార్మాట్?లో బరిలోకి దిగడం రిస్క్?తో కూడుకున్న పని' అని ఓ స్పోర్ట్స్ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న బాండ్ పేర్కొన్నాడు. కాగా, ఈ ఏడాది జూన్?లో టీమ్ఇండియా ఇంగ్లాండ్? పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటలో ఇంగ్లాండ్?తో భారత్ 5 టెస్టు మ్యాచ్?లు ఆడనుంది. జూన్ 20న పర్యటన ప్రారంభం కానుంది. ఈ సిరీస్?తోనే టీమ్ఇండియా 2025- 27 వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్ సైకిల్ ప్రారంభిస్తుంది. అందుకే ఈ సిరీస్?ను బీసీసీఐ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుంది. గతేడాది ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా గాయపడ్డాడు. ఆసీస్?తో టెస్టు సిరీస్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన బుమ్రా చివరి మ్యాచ్?లో వెన్నునొప్పి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మ్యాచ్?లో మధ్యలోనే బుమ్రా తప్పుకున్నాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా బుమ్రా దూరమయ్యాడు.2025 ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్ ప్రారంభ మ్యాచ్?లకు బుమ్రా దూరం కానున్నట్లు తెలుస్తోంది. తాము ఆడనున్న తొలి రెండు, మూడు మ్యాచ్?ల్లో ముంబయి బుమ్రా లేకుండానే బరిలో దిగనుందని తెలిసింది.

## ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం



డా రంగంలో ఉత్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి.హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు. ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు.స్టేడియాన్ని బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానాన్ని పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానణ్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

## కెప్టెన్‌గా రోహిత్ సక్సెస్ అయ్యాడు

### రోహిత్ పై వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ వరుసగా రెండు ఐసీసీ టైటిళ్లు గెలిచి ధోనీ సరసన నిలిచాడని కొనియాడాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 9 నెలల క్రితం వెస్టిండీస్ వేదికగా రోహిత్ శర్మ సారథ్యంలోనే టీమిండియా టీ20 ప్రపంచకప్ కైవసం చేసుకుంది.రోహిత్ శర్మ సారథ్యం వల్లే టీమిండియా వరుసగా ఐసీసీ టైటిళ్లు గెలిచిందని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే సెహ్వాగ్ సైతం రోహిత్ కెప్టెన్సీని కొనియాడాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరించిన తీరు అద్భుతమన్నాడు. ఆటగాళ్లతో అతను వ్యవహరించే తీరే సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలబెట్టిందని అభిప్రాయపడ్డాడు.'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో సారథిగా రోహిత్ శర్మ వ్యవహరించిన తీరు అద్భుతం. చాలా మంది అతని సారథ్యాన్ని తక్కువ అంచనా వేశారు. కానీ అతను వరుసగా రెండు ఐసీసీ టైటిళ్లు గెలిచి తన సత్తా ఏంటో చాటి చెప్పాడు. మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత రెండు ఐసీసీ టైటిళ్లు అందించిన కెప్టెన్‌గా నిలిచాడు. రోహిత్ తన బౌలర్లను వినియోగించుకునే తీరు, టీమ్‌ను హ్యాండిల్ చేసే విధానం బాగుంటుంది. బెంచ్ ఆటగాళ్లతో కూడా అతను మాట్లాడే విధానం అద్భుతం. తొలి మ్యాచ్‌లో అర్షదీప్ సింగ్‌కు బదులు హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చాడు. ఆ తర్వాత వరుణ్ చక్రవర్తిని తుది జట్టులోకి తీసుకొచ్చాడు. ఆ సమయంలో తుది జట్టులో ఆడించని ఆటగాళ్లను రోహిత్ సముదాయించిన తీరు అమోఘం. ఇదే రోహిత్ శర్మను అత్యుత్తమ సారథిగా నిలబెట్టింది. వ్యక్తిగతంగా అతని గురించి తక్కువగా ఆలోచిస్తాడు. ఆటగాళ్లను సౌకర్యంగా ఉంచేందుకు ప్రయత్నిస్తాడు. ఆటగాళ్లు అభద్రతాభావంతో ఉంటే సరైన ప్రదర్శన చేయలేరనే విషయం రోహిత్ శర్మకు తెలుసు. అందుకే జట్టులో ఏ ఆటగాడిలోనూ అభద్రతాభావం కనిపించలేదు. ఇలా చేయడం వల్లే రోహిత్ శర్మ కెప్టెన్‌గా సక్సెస్ అయ్యాడు.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.

## పటిష్టంగా ముంబై ఇండియన్స్..



ఆరంభంలో ఇబ్బంది పడటం.. మధ్యలో పుంజుకోవడం.. చివర్లో చెలరేగి ఆడడం... ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ శైలి ఇది. ఆటలోనే కాదు టైటిల్స్ నెగ్గడంలోనూ ఆ జట్టు తీరు అదే. తొలి ఐదు సీజన్లలో ఒకేసారి ఫైనల్ వరకూ వచ్చిన ముంబై ఇండియన్స్.. తర్వాతి 8 సీజన్లలో ఏకంగా 5 టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు ట్రోఫీలు రోహిత్ శర్మ సారథ్యంలోనే రావడం విశేషం.అయితే ఐపీఎల్ 2022 మెగా వేలం తర్వాత ముంబై ఆధిపత్యానికి బ్రేక్ పడింది. దాంతో గత 3 సీజన్లలో ముంబై దారుణంగా విఫలమైంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో అయితే పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. 2023లో మెరుగైన ప్రదర్శన చేసినా ప్లేఆఫ్స్‌కే పరిమితమైంది. కానీ గతేడాది పేలవ ప్రదర్శనతో అట్టడుగు స్థానంలో నిలిచింది.రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పజెప్పడం ముంబై ఇండియన్స్ ఓటమికి కారణమైంది. అయినా హార్దిక్‌నే కెప్టెన్‌గా కొనసాగించింది. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కోర్ టీమ్‌ను అంటిపెట్టుకున్న ముంబై ఇండియన్స్.. వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనుగోలు చేసింది. భారత స్టార్ ఆటగాళ్లతోనే ముంబైకి సగం బలం రాగా.. బలహీనతలను వేలంలో అధిగమించింది. దాంతోనే పేపర్‌పై చాలా భీకరంగా కనబడుతోంది. మార్చి 23న చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో ముంబై ఇండియన్స్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది.రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రాలతో బలమైన కోర్ టీమ్‌జస్ప్రీత్ బుమ్రా, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్‌లతో పటిష్టంగా ఉన్న పేస్ విభాగంస్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా మిచెల్ సాంట్నర్ ఉండటంవిల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉండటంస్పెషలిస్ట్ ఇండియన్ స్పిన్నర్ లేకపోవడం. కర్ణ్ శర్మపై నమ్మకం ఉంచలేని పరిస్థితి.మిచెల్ సాంట్నర్‌కు ఐపీఎల్ ఆడిన అనుభవం పెద్దగా లేకపోవడంజస్ప్రీత్ బుమ్రాకు ఫిట్‌నెస్ సమస్యలుఓవర్‌సీస్ ఆటగాళ్ల కుదింపుబ్యాకప్ ఇండియన్ పేసర్లు, బ్యాటర్లు లేకపోవడం విల్ జాక్స్, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్‌లో ఆడనుండగా.. రాబిన్ మింజ్ వికెట్ కీపర్‌గా బరిలోకి దిగనున్నాడు. అల్లా గజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్ స్పిన్నర్లుగా ఆడనుండగా.. దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ పేస్ విభాగాన్ని నడిపించనున్నారు. నమన్ ధీర్, కర్ణ్ శర్మ, గజన్‌ఫర్‌లను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించవచ్చు. ర్యాన్ రికెల్టన్‌కు తుది జట్టులో అవకాశం ఇవ్వాలనుకుంటే విల్ జాక్స్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. అప్పుడు గజన్‌ఫర్ బెంచ్‌కు పరిమితమవుతాడు.

ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)









# అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్?

## ఆ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్దతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

# ఎన్టీఆర్ ధరించిన గడియారం ధర ఎంతో తెలుసా..?

జూనియర్ ఎన్టీఆర్ ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయోగించి తయారు చేయబడింది. రిచర్డ్ మిల్లె కంపెనీ ఒక గడియారాన్ని నిర్మించడానికి 2800 గంటలు పట్టిందని చెబుతుంది. ఈ గడియారం చాలా సంక్లిష్టమైన యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్మించబడిందని, దీనిని రూపొందించడానికి చాలా మంది అత్యుత్తమ ఇంజనీర్లు, డిజైనర్లు వందల రోజులు పనిచేశారని కంపెనీ చెబుతోంది. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం 'వార్ 2' సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ఆయన హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నారు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమాలో నటించనున్నారు. ఈ రెండు సినిమాల తర్వాత ఆయన 'దేవర 2' సినిమా చేయడం ప్రారంభిస్తారు.







# ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?


## 21 సలార్ రీరిలిజ్...అప్పుడో బుక్ అయిపోయిన టికెట్స్

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.



# మోహన్‌బాబుపై సంచనల ఆరోపణలు

ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి నటుడు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ శివారు జల్‌పల్లి గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని.. దాన్ని నిర్మాత మోహన్‌బాబు బలవంతంగా లాక్కున్నారన్నది చిట్టిమల్లు వాదన. ఆ గెస్ట్‌హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అనాథ ఆశ్రమానికి లేదంటే మిలటరీకి అప్పగించాలని డిమాండ్ చేశాడు. అలాగే మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాడు. చిట్టిమల్లు ఆరోపణలపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య ఆస్తిని మోహన్‌బాబు లాక్కున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని లెటర్ రిలీజ్ చేశారు. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. పాతికేళ్లుగా రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని.. తమ మధ్య ఎ లాంటి వివాదాలు లేవన్నారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తామంతా ఒకే కుటుంబంగా ఉంటామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు వెంటనే ఆపాలని లేఖలో కోరారు రఘు.





## తెలుగువారికి నన్ను దగ్గర చేసిన సినిమా యుగాని ఒక్కడు : కార్తీ

తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న ఈ చిత్రం రీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుంది. దాదాపు 3 ఏండ్లు పగలు రాత్రి కష్టపడి చేసిన సినిమా అది. ఇది బాక్సాఫీస్ ట్రెండ్ సెట్టర్. ఈ మూవీ మ్యూజిక్ పరంగా కావచ్చు, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటింది.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written